# స్టేటస్

- ఆర్. ప్రణయప్రకాశ్

ప్రమీల కాలేజీకి తయారైపోతూ "అమ్మా! కాఫీ ఉంటే పంపించు" అంది.

అప్పుడు గుర్తొచ్చింది రాజ్యలక్ష్మికి తన భర్త అమ్మాయిని కాలేజీకి వెళ్ళొద్దని చెప్పింది. "ప్రమీలా! ఈరోజు నుండి కాలేజీకి వెళ్లొద్దన్నాడు మీనాన్న మానుకో" అంది తనకేం సంబంధం లేనట్టు తల్లి రాజ్యలక్ష్మి.

"ఎందుకో అడగలేకపోయావా?" అంది నవ్వుతూ.

తను అంత సీరియస్‌గా చెబితే తనమీద ఎంత ఎగిరిపడుతుందో అనుకుంటే ఇంత నింపాదిగా నవ్వుతూ "కారణం అడగలేకపోయావా?" అంటుందేమిటి అనుకుంది రాజ్యలక్ష్మి.

కాఫీ తాగి కాలేజీకి బుక్సు తీసుకుని వెళ్లబో తూండే మళ్లీ చెప్పింది అదే విషయం రాజ్యలక్ష్మి.

"అదిసరే అమ్మా! కాలేజ్ మానుకోమని చెప్పమన్నారా? పోనివ్వకుండా ఆపమన్నారా?" అడిగింది ప్రమీల చిరునవ్వుతో.

అయోమయంగా చూసింది రాజ్యలక్ష్మి.

"చెప్పమన్నారు" అంది రాజ్యలక్ష్మి. ప్రమీలతో మాట్లాడాలంటే వాళ్ల నాన్న రాజశేఖరమే మాటల కోసం తడుముకుంటాడు తనెంత అనుకుని, చెప్పాను కదా! తన తప్పులేదు అనుకుని ఇంట్లోకి వెళ్లిపోయింది.

ఫ్యాక్టరీలో ఎవరి పని వారికి అప్పజెప్పి అన్ని వ్యవహారాలు చూసుకుని ఇంటికి వచ్చేసరికి సాయంకాలం ఐదు గంటలయ్యింది. కాళ్లు, ముఖం కడుక్కుని వచ్చి కాఫీ తాగుతూ అడిగాడు భార్యను. "తను చెప్పింది ప్రమీలకు చెప్పావా" అని.

"చెప్పానండీ!" అంది రాజ్యలక్ష్మి.

"పోలేదా కాలేజీకి?" అడిగాడు రాజశేఖరం.

"పోయిందండీ!" అంది భయంగా రాజ్యలక్ష్మి.

"నేను చెప్పిందేమిటి? నువ్వు చేసిందేమిటి?" అని కసురుకున్నాడు రాజశేఖరం.

"అదే అడిగిందండీ ప్రమీల. కాలేజీ మానుకోమన్నారా? పోకుండా ఆపమన్నారా? అని" అంది రాజ్యలక్ష్మి.

తన కూతురు అంత తెలివిగా మాట్లాడుతుందని తనకు తెలుసు. అందుకే వాళ్లమ్మతో చెప్పించాడు. ఎలాగైనా మాన్పించాలని అనుకున్నాడు.

"ప్రమీలను పిలు నేను మాట్లాడతాను" అన్నాడు రాజశేఖరం.

"పిలిచారా నాన్నా!" అంటూ వచ్చింది ప్రమీల.

"కాలేజ్ మానుకోమని అమ్మ చెబితే మళ్లీ వెళ్లావేంటీ?" అని అడిగాడు రాజశేఖరం గట్టిగానే.

"కాలేజ్ ఎప్పుడు పడితే అప్పుడు మానుకోవడానికి, ఎప్పుడు పడితే అప్పుడు పోవడానికి అదేం సినిమా హాలో, మార్కెట్టో కాదు డాడీ.. అసలు ఇంత మధ్యలో, ఇంత అకస్మాత్తుగా ఎందుకు మానుకోవాలి?" అని అడిగింది ప్రమీల ధైర్యంగా.

"నీ ప్రవర్తన నాకేం నచ్చలేదు కాబట్టి" అన్నాడు రాజశేఖరం.

"ఏం చెడుతిరుగుళ్ళు తిరుగుతున్నానని ఎవరైనా కంప్లయింట్ చేసారా? లేక అసభ్యంగా ప్రవర్తిస్తున్నానని మా ప్రిన్సిపాల్ గారేమైనా నోటీసు పంపించారా?" అని అడిగింది.

"నువ్వు ప్రతాప్ వెంట సినిమాలకు, షికార్లకు తిరుగుతున్నావా? లేదా?" అని కోపంగా అడిగాడు తండ్రి.

"అవును తిరుగుతున్నాను. ఈరోజు కొత్తేం ఉంది. చిన్నప్పటినుంచి స్నేహంగా తిరిగాం కదా!" అంది ప్రమీల.

"నేను తిరగొద్దని చెప్పానా లేదా?" అని అడిగాడు తండ్రి.

"చెప్పారు. అదివరకు మీరే చెప్పారు ప్రతాప్ వెంట తిరగమని, అతనితో స్నేహంగా ఉండమని మరిచిపోయారా?" అడిగింది గుర్తు చేస్తూ.

"అవును, వారి ఫ్యాక్టరీ, వ్యాపారాలు లాభాలతో నడిచేవి. మనకంటే ఎక్కువ స్టేటస్‌లో ఉండేవారు. అందుకే ప్రతాప్‌కు నిన్నిచ్చి పెళ్లి చేయాలని అలా అన్నాను. కానీ ఇప్పుడు వారి ఫ్యాక్టరీ నష్టాల్లో నడుస్తోంది. వ్యాపారాలన్నీ దాదాపు మానుకున్నట్టే. మన స్టేటస్‌కు కనీసం ఫైవ్ పర్సెంట్‌కు కూడా సరిపోరు. అలాంటివానికి నిన్నిచ్చి పెళ్లి చేసేంత అవివేకిని కాదు. మన స్టేటస్‌కు తగిన సంబంధం తెస్తాను. హాయిగా పెళ్లి చేసుకుని ఆనందంగా ఉందువు గానీ ఎంత కట్నమైనా ఇస్తాను. వాడు అదే ఆ ప్రతాప్ ఫీజులు కట్టడానికి కూడా వాళ్ల నాన్న ఇవ్వకపోతే ఎక్కడో పార్టుటైం జాబ్ చేస్తున్నాడట. వాడివెంట నువ్వు తిరుగుతూ ఉంటే మన స్టేటస్ ఏమవుతుంది? రేపు ఏదైనా మంచి సంబంధం వస్తుందా మనకు? ఆలోచించు. ఇదంతా నీ మంచి కోసమే నమ్మా" అన్నాడు రాజశేఖరం అనునయంగా.

"మీ ఆలోచన తండ్రిగా బాగుంది నాన్నా! మరి నా మాటేంటి నాకూ ఒక మనసు ఉంటుందని దానికి కొన్ని కోరికలు ఉంటాయని అవి తీర్చుకోవడానికి తాపత్రయపడుతుందన్న విషయం మరిచిపోతే ఎలా? నేను మరమనిషిని కాను నాన్నా. ఎలా త్రిప్పితే అలా తిరగడానికి. ఆరోజు ప్రతాప్ వాళ్ల స్టేటస్ మనకంటే గొప్పదని ప్రేమించమన్నారు ఈరోజు స్టేటస్‌కు సరిపోరని మరచిపొమ్మంటున్నారు. మనకంటే గొప్ప స్టేటస్ ఉన్నవాడు కనిపిస్తే వాన్ని ప్రేమించమంటారు, అది వ్యాపారం అవుతుంది గానీ ప్రేమ, పెళ్లి, జీవితం అన్పించుకోదు" అంది ప్రమీల చికాకుగా, బాధగా.

"మరి మన స్టేటస్‌కి తగినట్టు మనం ఉండద్దా? అలాంటి వారితోనే కదా మనం సంబంధాలు పెట్టుకోవలసింది?" అన్నాడు అర్థింపుగా రాజశేఖరం.

చిరునవ్వుతో తండ్రి వైపు చూసి "మన స్టేటస్ అనకండి డాడీ! నా స్టేటస్ అనండి" అంది కోపంగా ప్రమీల.

ఈమాట ప్రమీల నోటి వెంట ఎప్పుడూ వింటానని ఊహించని రాజశేఖరం షాక్ తిన్నట్లు ఫీలయ్యాడు.

"అదేంటమ్మా నా స్టేటస్, నీ స్టేటస్ కాకుండా పోతుందా?" అని అడిగాడు ఆశ్చర్యంగా రాజశేఖరం.

"ఎలా అవుతుంది? మొన్న వరద బాధితుల కోసం, భూకంప బాధితుల కోసం చందగా కనీసం ఐదువేలైనా ఇస్తారని ఊహించారు, మా కాలేజీలో నాతో అన్నారు కూడా. అంతకు తగ్గకుండా ప్రయత్నం చేయుమని. మీరెంత ఇచ్చారో గుర్తుందా? ఏభై రూపాయిలు. మా కాలేజీలో పని చేసే వారందరూ ఒకరోజు జీతం ఇచ్చారు. స్వీపరు కూడా యాభై కంటే ఎక్కువ ఇచ్చింది. ఆరోజు తెలిసింది నా స్టేటస్ ఏమిటో?" అంది బాధగా ప్రమీల.

''అంటే అలాంటి వారికంతా వేలకువేలు దానం చేసి చిప్పచేతికి తీసుకుంటేనేనా మన స్టేటస్ గొప్పతనం తెలిసేది?'' అన్నాడు కోపంగా రాజశేఖరం.

''ఆ విషయం కాదు నేనన్నది. నేను యాభై కంటే ఎక్కువ ఇవ్వలేకపోయాను. నా క్లాస్‌మేట్స్ చాలా మంది వెయ్యికి ఎక్కువగానే ఇచ్చారు. వారి అక్కౌంటు నుండి డ్రా చేసి చాలామంది ఇచ్చారు. కానీ నేను ఏంచెయ్యాలన్నా మిమ్మల్ని అడిగిచేయాలి. స్నేహితులకు కనీసం ఐదురూపాయిలు సహాయం చెయ్యాలన్నా మిమ్మల్నో, అమ్మనో, అన్నయ్యనో అడిగి చేయాలి. అంటే నా స్టేటస్ ఏమిటి? 'జీరో'. అలాంటిది నాస్టేటస్ కంటే పార్టుటైం జాబ్ చేసి స్వయంగా ఫీజులు కట్టే ప్రతాప్ స్టేటస్ ఎక్కువే కదా?'' అంది ప్రమీల.



ఈ మాటతో రాజశేఖరం మాటలకు తడుముకున్నాడు.

''అదేంటమ్మా మంచి సంబంధం చూసి ఎంత కట్నమైనా ఇచ్చి పెళ్లి చేస్తాను. మనకు సరి పడేలా ఫ్యాక్టరీలు, బంగళా, కారు అన్నీ ఉంటాయి. ఆనందంగా ఉండొచ్చు'' అన్నాడు నచ్చచెబుతున్నట్టు రాజశేఖరం.

''నిజమే నాన్నా. ఎన్ని లక్షలైనా ఇస్తారు, పెళ్లి చేస్తారు. ఎవరికిస్తారు? అబ్బాయి తండ్రికిస్తారు. ఇప్పుడు మీ దగ్గర చెయ్యి చాచి అడుక్కున్నట్టుగా అక్కడ భర్త గారినో, అత్తయ్య గారినో, మామగారినో అడిగి తీసుకోవాలి. నాకంటూ ఒక స్టేటస్ ఏం ఉంటుంది? అందుకే చదువు అవుతూనే ఏదైనా ఉద్యోగంలో చేరి నా సంపాదనంటూ ప్రత్యేకంగా ఉన్నప్పుడే పెళ్లి చేసుకుందామని అనుకుంటున్నాను'' అంది ప్రమీల నిశ్చయంగా.

''అంటే నీకంటూ ప్రత్యేకంగా ఆస్తో, సంపాదనో కావాలంటావు అంతే కదా?!'' అన్నాడు రాజశేఖరం కూతురు ఉద్దేశ్యం తనకు పూర్తిగా అర్థం అయినట్టు.

''మరి... అప్పుడే కదా నాకంటూ ఒక 'స్టేటస్' ఉన్నట్టు'' అంది ప్రమీల చిరునవ్వుతో.

''సరే. అయితే ఈరోజే పదిలక్షలు నీ పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అది నెలనెలా వడ్డీ నువ్వు తీసుకునేలా ఏర్పాటుచేస్తాను. అప్పుడు మంచి సంబంధం చూస్తే...ప్రేమ...దోమ అని ప్రతాప్ వెంట పడకుండా పెళ్లి చేసుకుంటావా నేను చూసిన సంబంధం?'' అని అడిగాడు రాజశేఖరం. తన దారిలోకి కూతురు వచ్చిందన్న సంతోషంతో.

''మన స్టేటస్‌కి తగిన సంబంధమైతే ఎందుకు చేసుకోను? అలా చెయ్యండి'' అంది ప్రమీల.

''రాజ్యం! కాస్త కాఫీ పంపించు. నువ్వు కూడా ఇలారా!'' అన్నాడు రాజశేఖరం సంతోషంగా.

తండ్రీ కూతుళ్ళు ఇద్దరూ ఒక అవగాహనకు వచ్చి ఉంటారని ఊహించింది రాజ్యలక్ష్మి.

''రాజ్యం చూశావా? మన ప్రమీల నా మాట కాదనదు అంటే నువ్వు విన్నావు కాదు!'' సంతోషంగా అన్నాడు రాజశేఖరం.

''ఎంతైనా మీరూ...మీరూ ఒకటే. నేనే కదా పరాయిదాన్ని'' అంది రాజ్యలక్ష్మి ముఖం ముడుచుకుని.

''అదేంటమ్మా అలాగంటావు? నాన్న జీవితంలోకి నువ్వు వచ్చాకే కదా! నేను వచ్చింది. నువ్వు మా ఇద్దరికీ మీడియేటరు. నువ్వు లేకుండా నేనెలాగమ్మా వచ్చాను?'' అంది తమాషాగా.

సిగ్గుతో తలవంచుకుంది రాజ్యలక్ష్మి.


అది చూసి హాయిగా నవ్వుకున్నాడు రాజశేఖరం.

• • •

ప్రమీల తన చదువు అయిపోనీ అని ఎంత చెప్పినా వినకుండా ప్రతాప్‌కు ఎంత త్వరగా ప్రమీలను దూరం చేస్తే అంత మంచిదని పెళ్లి ప్రయత్నాలు చేసారు రాజశేఖరం.

ఆరోజు పెళ్లి చూపులని కాలేజ్‌కి సెలవు పెట్టి ఇంటి దగ్గరే ఉండమన్నారు రాజశేఖరం ప్రమీలను. ఏం పేచీ పెడుతుందో అని మనసులో అనుకుంటూనే. కానీ... ఎలాంటి అడ్డంకి చెప్పకుండా బుద్ధిమంతురాలిలా 'సరే' అంది.

'ఆస్తి, అంతస్తు కావాలని ఏ ఆడపిల్లకు మాత్రం ఉండదు.



## అవార్డు ఖాయం



'నేను ఎంతో కొంత పేరు ప్రతిష్టలు, డబ్బు, సినిమా రంగంలో నాకంటూ ఒక స్థానం సంపాదించుకోగలిగినా, 'నాకంటే అందగత్తెలు, బాగా నటించేవాళ్ళు, గొప్పవాళ్ళు చాలామంది ఉన్నారు' అంటూ ఆత్మవిమర్శ చేసుకోగలను' అంటోంది విజయశాంతి. కర్తవ్యం చిత్రం తరువాత పోలీసు ఆఫీసర్‌గా లక్ష్మీ నరసింహ ఫిలిమ్స్ నిర్మిస్తున్న చిత్రంలో నటిస్తోంది. ఈ చిత్రం కర్తవ్యం కంటే మంచి పేరు తెచ్చి పెడుతుందని, ఈ చిత్రంతో నాకు అవార్డు కూడా ఖాయమని నొక్కి చెబుతోంది. బెస్టాఫ్‌లక్ విజయశాంతీ!

## గోల్డెన్‌లెగ్

ముంబాయి నుండి మరో ముద్దుగుమ్మ తెలుగుతెరకు పరిచయం కాబోతోంది. ఈ అందాల నటి పేరు సోనియా. ఈమెది గోల్డెన్‌లెగ్ అనే చెప్పాలి. కారణం తను నటించిన ఏ ఒక్క చిత్రం విడుదల కాకుండానే పెద్ద పెద్ద బ్యానర్ చిత్రాల్లో నటించే అవకాశాలు రావడంతో తెగ మురిసిపోతోంది. సురేష్ ప్రొడక్షన్స్ చిత్రంలో వినీత్, అబ్బాస్‌ల సరసన, సూపర్‌గుడ్ ఫిలింస్ నిర్మిస్తున్న చిత్రంలో తరుణ్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. 'తెలుగులో అందచందాల గ్లామర్ తారగా స్థిరపడగలను. అందరి హీరోల సరసన నటిస్తానని' జోస్యం చెబుతోంది సోనియా. ఆమె ఆశలు నెరవేరాలని ఆశిద్దాం!

-మానస

అమాయకత్వంతో ప్రేమ అంటూ ప్రతాప్ వెంట తిరిగింది. బ్యాంకు బాలన్స్ వచ్చే సరికి ప్రమీల కూడా అందరిలానే మారిపోయింది' అని సంతోషించాడు రాజశేఖరం.

'ఏమో మీ తండ్రీకూతుళ్ల మధ్య నేను నలగకుండా ప్రమీల పెళ్లి అయిపోతే అంతేచాలు' అనుకుంది రాజ్యలక్ష్మి.

పెళ్లి కుమారుడు, అతని తల్లిదండ్రులు అర్భాటంగా కారులో దిగారు. వారికి స్వాగతం చెప్పి కాఫీ ఫలహారాలు పెట్టారు. ఆరోజు ప్రమీల అన్నయ్య కూడా ఇంటిదగ్గరే ఉన్నాడు, అబ్బాయిని చూడాలని తండ్రి చెబితే.

''అమ్మాయి ఏం చదివింది? ఏమేం వచ్చు?'' అని అన్నీ అబ్బాయి తల్లిదండ్రులు అడిగారు.

''అబ్బాయి అందంగా ఉన్నాడు'' అన్నాడు ప్రమీల అన్నయ్య ప్రకాష్ ప్రమీల చెవిలో.

''అవును. అందానికి ఏం ఢోకాలేదు. మిగతా విషయాలు తెలుసుకోవాలి'' అంది ప్రమీల అన్నయ్య చెవిలో.

''అవి మేం చూసుకుంటాం కదా?!'' అన్నాడు ఆశ్చర్యంగా ప్రకాష్.

''పెళ్లి చేసుకునేది నేను కదా?'' అంది ప్రమీల.

''నువ్వే అడుగుతావా? వాళ్ళేమనుకుంటారు? వద్దు'' అన్నాడు మందలింపుగా.

అబ్బాయిని ప్రక్క గదిలోకి తీసుకుపోయి అతని తల్లిదండ్రులు ''నచ్చిందా? లేదా'' అని అడిగారు.

అబ్బాయి అందంగా ఉన్నాడు. పెద్ద ఆస్తి- బంగళా, కారు, ఫ్యాక్టరీ. 'ఎం.ఏ' చదివాడు. ఫ్యాక్టరీ వ్యవహారాల్లో తండ్రికి చేదోడుగా ఉంటున్నాడు. తర్వాత ఒక తమ్ముడు, చెల్లెలు ఉన్నారని చెప్పారు. ఆస్తి దాదాపు ఏభై లక్షల దాకా ఉందన్నారు.

అందరికీ నచ్చింది.

కట్నం పదిహేను లక్షలు అడిగారు. అందుకు సరే అన్నాడు రాజశేఖరం.

అబ్బాయితో కొన్ని విషయాలు మాట్లాడాలి అంది ప్రమీల, తల్లి, తండ్రి, అన్నయ్య ఎంత వారించినా వినలేదు.

''సరే మాట్లాడండి'' అని చివరికి పెళ్లి కుమారుని తల్లిదండ్రులు అన్నారు. అబ్బాయి కాస్త ఇబ్బందిగానూ, కోపంగానూ చూశాడు తల్లిదండ్రుల వైపు.

''నా పేరిట బ్యాంకులో పదిలక్షలున్నాయి. ఆ మాత్రం విలువైన ఆస్తి ఉందా మీ పేరిట లేక బ్యాంకులో బ్యాలన్స్ ఉందా?'' అని అడిగింది.

దాంతో అందరూ ఆశ్చర్యపోయారు.

''అదేంటమ్మాయ్! మా తర్వాత ఆస్తంతా మా అన్నదమ్ములకు వచ్చేదే కదా? దాదాపు ఒక్కొక్కరికి పాతిక లక్షల ఆస్తి ఉంటుంది.'' అన్నాడు అబ్బాయి తండ్రి కల్పించుకుని.

''మీ తర్వాత అప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందో ఏమో! ఇప్పుడు ఫ్యాక్టరీలో భాగముందా? అంతా మీ పేరిటే జరుగుతుందా వ్యాపారం'' అడిగింది ప్రమీల.

''ఇబ్బందులు వస్తాయని అంతా నా పేరిటే ఉంది. కానీ, మెయింటెన్ చేసేది అంతా వాడే'' అన్నాడు తండ్రి చికాకుగా.

''ఒకవేళ ఫ్యాక్టరీ నష్టాల్లో పడిపోయి మూసేస్తే అప్పుడు వారికేం ఉంటుంది. అందుకే పెళ్లికి ముందు ఆయన పేరిట పదిలక్షల విలువ చేసే ఏ ఆస్తి అయినా ఉంచండి. అప్పుడు నా స్టేటస్‌కు సరి పోతుంది. లేకపోతే ఏమీ లేనివాడ్ని చేసుకున్నావని నా ఫ్రెండ్స్ అంతా నన్ను హేళన చేస్తారు'' అంది ప్రమీల.

పెళ్లి కుమారుని అన్నా, వదిన, తల్లి బయటికి వచ్చారు. ఒకరి ముఖాలు ఒకరు చూసుకుని. తర్వాత తండ్రి కూడా వారిని అనుసరించాడు.

కాసేపు తర్జన భర్జనలు పడి ''పెళ్లికి ముందే ఇన్ని షరతులు పెట్టే అమ్మాయి కలిసికాపురం చేస్తుందని నాకు నమ్మకం లేదు. వేరింటి కాపురం ఉందాం మన కేంటి ఖర్మ. ఆసంతలో ఉండడం అంటే కొరివితో తల గోక్కున్నట్టు అవుతుంది. వద్దు పోదాం పదండి'' అని లోనికి వచ్చి


మేం మీతో తూగలేమండి నమస్కారం! మా స్టేటస్‌కు తగిన సంబంధం వెదుక్కుంటాం'' అంటూ వెనుదిరిగి చూడకుండా పోయారు.

ఎన్ని సంబంధాలు తెచ్చినా ఎవరూ తన కూతురు షరతులకు ఒప్పుకోలేదు. అయితే విచిత్రం ఏమిటంటే వచ్చిన వారిలో చాలామంది తన కుమారునికి లక్షల ఆస్తిని ఇవ్వడానికి శక్తి ఉన్నా అది ఇస్తే తన మాట వినడేమో పక్కకు పోతాడేమే అనే భయం కలిగి ఉండడం గమనించాడు రాజశేఖరం. అలా డబ్బుతో సంతానాన్ని కట్టేసుకోవడం అసహ్యం అనిపించింది.

ఇంతమంది తండ్రులు ఇలా తన సంతానం పట్ల అపనమ్మకంతో ఉన్నారా? మరి రక్తసంబంధానికి, ఆప్యాయతకు, అనురాగానికి, అనుబంధానికి, స్నేహానికి, ప్రేమకు వీరిచ్చే విలువేమిటి? స్టేటస్ అన్నా ఇంతేనా? స్టేటస్...స్టేటస్ అని తను మూర్ఖంగా ఆలోచిస్తున్నాడా? అని మొదటిసారిగా అనుకున్నాడు.

ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం అతను గుర్తించాడు.

చాలామంది తమ కుమారులకు ఆస్తిలో కనీసం



పదిలక్షలు (కోటీశ్వరులైనవారు కూడా) ఇవ్వడానికి వెనుకంజ వేస్తున్నారు. అలాంటిది తను పెళ్లి చేసి వేరే ఇంటికి పంపించే కూతురుకు పదిలక్షలు ఏ మాత్రం ఆలోచించకుండా ఇచ్చేశాడు.

అంటే తన కూతురిమీద తనకు అంత నమ్మకం ఉందా? పదిలక్షలు తన పేరిట వేస్తూనే తనని ఎదిరించి వెళ్లి ప్రేమించిన ప్రతాప్‌ని పెళ్లి చేసుకుంటే తను ఏంచేయగలడు? అయినా అలా ఎందుకు చేయలేదు. నా కిచ్చిన మాటకోసమా? లేక నేను బాధపడతాననా? ఇలాంటి కూతురినా నేను బాధపెట్టడం అనుకున్నాడు.

బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాడు. ప్రతాప్‌ను, అతని తల్లిదండ్రులను పిలిపించి ప్రమీల పెళ్లి ప్రతాప్‌తోనే చెయ్యాలనుకున్నాడు రాజశేఖరం.

అలా నిర్ణయించుకున్నాక అతని మనసులో టెన్షన్ అంతా మాయమైంది, ప్రశాంతత ఏర్పడింది.

తండ్రి మౌనంగా కళ్లు మూసుకుని ఆలోచిస్తూ ఉండటే ప్రమీల దగ్గరగా వచ్చి పిలిచింది.

''నాన్నా'' ఆప్యాయంగా పిలిచింది ప్రమీల.

''ఏంటమ్మా!''అంటూ చిరునవ్వుతో సమాధానమిచ్చాడు.

ప్రమీల చాలా ఆశ్చర్యపోయింది. తన పెళ్లి నాన్నకు సమస్య అయ్యిందేమో, బాధపడుతున్నాడేమో అని. క్షమించమని అడగాలని తను అనుకుంటే ఇంత సంతోషం ఉండడం చూసి...

''నాన్నా! ఈ గొడవలన్నీ ఎందుకు? అంతా నా స్టేటస్ కావాలని నేను అడిగినందుకే కదా ఆ పదిలక్షలు నాకు వద్దు. ఏ స్టేటస్సూ నాకు వద్దు నాన్నా. మీ స్టేటస్‌కు తగిన సంబంధమే చేయండి'' అంది ప్రమీల కాస్త బాధపడుతున్నట్లు అభినయించి. ఎలాగో తను 'కొరకరానికొయ్య' అది స్టేటంతా తెలిసిపోయి ఉంటుంది. ఏ సంబంధం రాదని తనకు తెలుసు. చివరికి విధిలేని పరిస్థితిలో తనకు పెళ్లి కాదేమో అని భయపడి ప్రతాప్‌కిచ్చి పెళ్లి చేస్తాడు అని ప్లాన్ వేసింది. అది దాదాపు విజయవంతం కావడానికి సమయం ఆసన్నమవుతోంది. కానీ నాన్న ఇంత ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నాడంటే కొంపదీసి తన షరతులకు ఒప్పుకున్న సంబంధం దొరికిందా? అని భయపడింది. అయినా ఏదో ఒక గోల్‌మాల్ చేసి తప్పించే సామర్థ్యం తనకుంది లెమ్మనుకుంది.

''ప్రమీలా! నువ్వు ఏ ఉద్దేశ్యంతో నీకు ప్రత్యేక స్టేటస్ కావాలని అడిగావో ఆరోజునుంచి నేను స్టేటస్ గురించి ఆలోచిస్తూనే ఉన్నానమ్మా. ఈరోజు అర్థమయ్యింది నిజమైన స్టేటస్ గురించి.

నీ స్టేటస్ వదిలిపెట్టినా నా స్టేటస్‌కు సరిపోయే సంబంధం. ఇప్పుడు వచ్చినవారిలో ఏ ఒక్కరికీ లేదమ్మా!'' అన్నాడు ప్రమీలను దగ్గరకు తీసుకుంటూ.

ఆరోజు తన తండ్రి ప్రవర్తన చాలా ఆశ్చర్యపరిచింది. నాన్న కళ్లనుండి నీరు కారడం చూసి కంగారు పడింది ప్రమీల.

''అమ్మా! అమ్మా!'' అంటూ పిలుస్తూ వంటింట్లోకి వెళ్లింది.

''ప్రమీలా! మీ అమ్మను కాస్త కాఫీ పంపించమను''

కాఫీ తెచ్చిన తర్వాత ''ప్రమీలా! నేననుకున్న స్టేటస్ కేవలం ఆస్తి, అంతస్తుల మీదే ఆధారపడింది ఇంతవరకు.

కానీ ఇన్ని పెళ్లి సంబంధాలు చూసింతర్వాత నీ షరతులు వారు నిరాకరించిన తర్వాత స్టేటస్‌కి నిజమైన అర్థం తెలిసింది.

ఆడపిల్లవు అనుకోకుండా నువ్వు సుఖంగా ఉండాలని మంచి ఆస్తిపరులైన సంబంధం చేసుకోవాలని నీకు పదిలక్షలు బ్యాంకులో వేసి మరో పాతిక లక్షలైనా కట్నం ఇవ్వాలని అనుకున్నాను. కానీ తన కుమారునికి పదిలక్షలు ఆస్తి ఇవ్వడానికి అందరూ చాలా ఆలోచించారు. ఇలాంటివారు నా స్టేటస్‌కు నీ స్టేటస్‌కు తగదు.

మొన్న ప్రతాప్ తండ్రి కనిపించి బ్రతిమిలాడాడు. తన గ్రామంలో ఉన్న పొలాలు, ఇళ్ళు, ఇక్కడి ఫ్యాక్టరీలు అంతా అమ్మి తను, తన భార్య ఎక్కడైనా దూరంగా ఉంటామని బాకీలన్నీ తీర్చి వేసినా అంతో ఇంతో మిగులుతుందని, దాంతో మన స్టేటస్‌కు భంగం కలుగకుండా ప్రతాప్‌ను మన దగ్గర వదిలిపెడతామని అంతగా ఒకరినొకరు కావాలనుకునేవారిని విడదీయవద్దని, మన స్నేహాన్ని గుర్తుపెట్టుకుని ఈసాయం చేయరా అని బ్రతిమాలాడాడు.

ఆ పరంధామయ్య కొడుకు కోసం, కొడుకు సుఖం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడుతున్నాడంటే నేను నాకూతురు కోసం ఏం చేస్తున్నాను. అని ఆలోచించాను అందుకే ప్రతాప్‌ను పిలిపించి ఈ విషయం చెప్పి పరంధామయ్యను ఎక్కడికీ వెళ్లకుండా అతనికి వీలైన సాయం చేసి ఫ్యాక్టరీ తిరిగి రన్ అయ్యేట్టు చేద్దాం అనుకుంటున్నాను.

అతని ఆలోచనతో పోలిస్తే నా స్టేటస్ చాలా తక్కువ అన్పిస్తోందమ్మా'' అన్నాడు రాజశేఖరం ఆనందంగా.

''చదువు అయిపోనీ'' అని ప్రమీల అన్నా కూడా ''పెళ్లి చేసుకుని చదువు కొండి మీ స్టేటస్‌కు తగిన ట్లుగా'' అన్నాడు చిరునవ్వుతో.

★

## వాదులాట

''పిల్లలెందుకని వాదులాడుకుంటున్నారు?'' క్లాస్ టీచర్‌ని అడిగాడు ప్రిన్సిపాల్.

''నిశ్శబ్దం యొక్క ఉపయోగాల గురించి చర్చిస్తున్నారు సార్!'' చెప్పాడు టీచర్.

## కారణం

సైకిల్‌మీద కూర్చోబెట్టుకుని పిల్లని కొట్టుకుంటూ పోతున్నాడు ఒకతను. ఆ పిల్ల పెద్దగా ఏడవసాగింది. ఓ పోలీసు అతన్ని ఆపి ''ఎందుకలా పిల్లని ఏడిపిస్తున్నావు?'' నిలదీసి అడిగాడు.

''ఏం చేయను సార్! నా సైకిల్‌కి బెల్లులేదు.''

## వంద మార్కులు

''అమ్మా! నాకు వంద మార్కులు వచ్చాయి తెలుసా?'' అంది మీనా.

''నిజమా! ఎందులో?'' అడిగింది తల్లి.

''లెక్కల్లో నలభై, సైన్సులో అరవై!''

**-తటవర్తి రామచంద్రరావు** (న్యూఢిల్లీ)

## పని

''మా ఆవిడ పనిమనిషిని పెట్టుకోమని చెబితే అసలు వినదు'' అన్నాడు సుబ్బారావు.

''అయితే మంచిదేకదా. డబ్బు పొదుపు చేస్తోందన్నమాట'' అన్నాడు రామారావు.

''ఏం మంచిది. ఇంట్లో పనంతా నేనే చేయాల్సి వస్తోంది'' అన్నాడు సుబ్బారావు విసుగ్గా.

## ఏం చూసి!

''సురేష్! నాలో నువ్వు ఏం చూసి ప్రేమిస్తున్నావు?'' అడిగింది సునీత.

''నాకూ ఈమధ్య ఆ డౌటే వస్తోంది!'' అన్నాడు సురేష్.

**- వి.శ్యామ్‌కుమార్** (బీదర్)

